www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

**మూడో విడత ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లు వేయాలి మౌలిక సదుపాయాలు కల్పించాలి**



4

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 37 | శుక్రవారం | 20 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### భారత్ లక్ష్యంగా హింసకు కెనడాను
# వాడుకుంటున్న ఖలిస్థానీలు

- తొలిసారిగా ఖలిస్థానీలను 'తీవ్రవాదులు'గా పేర్కొన్న కెనడా
- సీఎస్ఐఎస్ వార్షిక నివేదికలో సంచలన విషయాలు వెల్లడి




తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఖలిస్థానీ తీవ్రవాదులు తమ కార్యకలాపాలకు కెనడాను స్థావరంగా మార్చుకున్నారన్న భారత్ ఆందోళనలకు బలం చేకూరుస్తూ, కెనడా అగ్రశ్రేణి నిఘా సంస్థ సంచలన విషయాలు వెల్లడించింది. కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ (సీఎస్ఐఎస్) తన తాజా వార్షిక నివేదికలో, ఖలిస్థానీ తీవ్రవాదులు కెనడా గడ్డపై నుంచి భారత్‌ను లక్ష్యంగా చేసుకుని హింసను ప్రోత్సహించడం, నిధులు సేకరించడం, దాడులకు ప్రణాళికలు రచించడం వంటి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని తొలిసారి అధికారికంగా బహిర్గతం చేసింది. "ఖలిస్థానీ తీవ్రవాదులు ప్రధానంగా 2 లో..

# కేబుల్ బ్రిడ్జిపై నుంచి దూకి యువతి ఆత్మహత్య

- అత్తింటి వేధింపులే కారణమని ఆరోపిస్తున్న మృతురాలి తల్లిదండ్రులు



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్‌లోని దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై నుంచి దూకి యువతి ఆత్మహత్య చేసుకుంది. మృతి చెందిన యువతిని సుష్మగా గుర్తించారు. మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ అడ్డగుట్టకు చెందిన సుష్మ హైటెక్ సిటీలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. రోజు మాదిరిగానే బుధవారం డ్యూటీకి వెళ్తున్నట్లు వెళ్లింది. ఆఫీస్ సమయం అయిపోయినా సుష్మం ఇంటికి రాలేదు. దీంతో కంగారుపడ్డ తల్లిదండ్రులు మేనేజర్‌కు కాల్ చేసి అడగ్గా అప్పుడే రాత్రి 10.30 గంటలకే వెళ్లిపోయిందని తెలిపారు. తెల్లావారు జామున 4 గంటల సమయంలో కుమార్తె కనిపించడం లేదంటూ తండ్రి మాదాపూర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఉదయం 7గంటలకు దుర్గం చెరువులో మృతదేహం తేలియాడుతుందని పోలీసులకు సమాచారం అందింది. ఘటనాస్థలికి చేరుకున్నవారు అనుమానం వచ్చి సుష్మ తల్లిదండ్రులకు చూపించగా వారి కుమార్తెనని నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అత్తింటి వేధింపుల కారణంగాణే తమ బిడ్డ ఆత్మహత్యకు పాల్పడిందని సుష్మ తల్లిదండ్రులు పోలీసులకు 2 లో..



### భారత్‌కు సాయం చేస్తున్న
# ముస్లిం దేశం..!

తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వారం రోజుల నుంచి దాడులు జరుగుతున్నాయి. ఈ దేశాల మధ్య వివాదం ముదురుతుందే కానీ, తగ్గడం లేదు. ఆ దేశాల్లో ఉండే వారు ప్రమాదంలో ఉన్నారు. ఈ రెండు దేశాలలో కూడా పెద్ద 2 లో..





### వరంగల్ కాంగ్రెస్‌లో
# గ్రూప్ వార్

- సొంత పార్టీ ఎమ్మెల్యేలపై కొండా మురళి తీవ్ర వ్యాఖ్యలు
- పరకాల నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో తన కూతురు సుస్మితా పటేల్ పోటీ చేస్తుంది.

**బీఆర్ఎస్,టీడీపీ పార్టీని భ్రష్టు పట్టించి ఇప్పుడు కాంగ్రెస్ లో చేరాడంటూ సంచలన కామెంట్స్ చేశారు.పార్టీ మారి వచ్చిన వారు దమ్ముంటే మళ్లీ రాజీనామా చేసి గెలవాలని సవాల్ విసిరారు.**

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : సొంత పార్టీ ఎమ్మెల్యేలపై మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కనుబొమ్మలు లేని నాయకుడు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, కేసీఆర్ ను ఆయన మోసం చేశాడని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని భ్రష్టు పట్టించి ఇప్పుడు కాంగ్రెస్ లో చేరాడంటూ సంచలన కామెంట్స్ చేశారు. పార్టీ మారి వచ్చిన వారు దమ్ముంటే మళ్లీ రాజీనామా చేసి గెలవాలని సవాల్ విసిరారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని 75 ఏళ్ల ముసలోడు అంటూ సంబోధించారు. మొన్ననే తన దగ్గరకు వచ్చి ముసలోడు కాళ్లు పట్టుకున్నాడంటూ చెప్పారు. ఇక మీదట పరకాల నియోజకవర్గం తన కూతురు సుస్మిత పటేల్ దేనన్నారు. కొండా సురేఖ మంత్రి 2 లో..

### విశాఖలో చేపల
# వేటపై ఆంక్షలు



తొలిఅడుగు, విశాఖపట్నం : విశాఖపట్నం సముద్ర తీరంలో చేపల వేటపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం. విశాఖపట్నం వేదికగా ఈ కార్యక్రమం భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో 2 లో..

### తెలంగాణ ఆర్టీసీ
# బస్సుల్లో వైఫై




తొలిఅడుగు, హైదరాబాద్ : ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ సంక్షేమంలో ముందుకు వెళ్తున్న తెలంగాణ సర్కార్.. తాజాగా బస్సుల్లో సాంకేతికను పెంచే అంశంపై దృష్టి పెట్టింది. త్వరలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి వై-ఫై సౌకర్యం అందుబాటులోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. బస్సుల్లో 2 లో..

### బనకచర్ల ప్రాజెక్టుకు
# అనుమతులు ఇవ్వద్దని కోరాం

- పోలవరం, బనకచర్ల ప్రాజెక్టు కు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టు కు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే 2 లో..

### ఏ వైపు నుంచి క్షిపణుల
# వర్షం కురుస్తుందో



తొలిఅడుగు, హైదరాబాద్ : రాత్రింబవళ్లు సైరన్ల మోత మోగుతోంది. ఎప్పుడు ఏ వైపు నుంచి క్షిపణుల వర్షం కురుస్తుందోనని భయంగా ఉంది. క్షిపణులు దాడులు చేసే పది నిమిషాల ముందు మా సెల్‌ఫోన్లకు ఎమర్జెన్సీ అలర్ట్ సందేశం 2 లో..

## వరంగల్ కాంగ్రెస్‌లో గ్రూప్ వార్



మొదటిపేజీ తరువాయి పదవి పోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఉన్నంతవరకు సురేఖ మంత్రి పదవి ఎటు పోదని ధీమా వ్యక్తం చేశారు.సినీ నటుడు నాగార్జున ఫ్యామిలీపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత కూడా పోలీస్ స్టేషన్ వెళ్లి హల్ చల్ చేయడం, మంత్రులు సాధారణంగా పర్సంటేజ్ తీసుకుంటారని మాట్లాడడంతో సురేఖపై కాంగ్రెస్ పెద్దలు ఆగ్రహంగా ఉన్నారన్న చర్చ సాగింది. ఓ దశలో ఆమె మంత్రి పదవి పోతుందన్న వార్తలు కూడా వచ్చాయి. అయితే.. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో హైకమాండ్ అలాంటి నిర్ణయం తీసుకోలేదు. తాజాగా పార్టీకి ఇబ్బంది కలిగించేలా సురేఖ భర్త మురళి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ వ్యాఖ్యలపై హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటు ందనే అంశంపై ఉత్కంఠ నెలకొంది.

## భారత్ లక్ష్యంగా హింసకు కెనడాను వాడుకుంటున్న ఖలిస్థానీలు

భారత్‌ను లక్ష్యంగా చేసుకుని హింసను ప్రోత్సహించడానికి, నిధులు సేకరించడానికి లేదా ప్రణాళికలు రచించడానికి కెనడాను స్థావరంగా ఉపయోగించుకుంటున్నారు" అని సదరు నివేదిక స్పష్టంగా పేర్కొంది. ఈ ప్రకటన కెనడాలో విదేశీ జోక్యం, తీవ్రవాద కార్యకలాపాలపై ఆందోళనలను తీవ్రతరం చేసింది. ముఖ్యంగా భారత్‌తో సున్నితమైన దౌత్య సంబంధాల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. కెనడా గడ్డపై నుంచి ఖలిస్థానీ తీవ్రవాదులు కార్యకలాపాలు సాగిస్తున్నారని భారత్ చాలా ఏళ్లుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ, కెనడా ప్రభుత్వం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి. అయితే, ఇప్పుడు కెనడా సొంత నిఘా సంస్థే ఈ విషయాన్ని ధ్రువీకరించడంతో, భారత వ్యతిరేక శక్తులకు కెనడా సురక్షిత స్థావరంగా మారిందన్న న్యూఢిల్లీ వాదనలకు బలం చేకూరినట్లయింది. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఖలిస్థానీలకు సంబంధించి కెనడా అధికారికంగా 'తీవ్రవాదం' అనే పదాన్ని ఉపయోగించడం ఇదే మొదటిసారి. 1980ల మధ్యకాలం నుంచి కెనడాలో రాజకీయ ప్రేరేపిత హింసాత్మక తీవ్రవాదం (పీఎంవీఈ) ఖలిస్థానీ తీవ్రవాదుల (సీబీకేఈలు) ద్వారా వ్యక్తమవుతోందని నివేదిక తెలిపింది. ప్రధానంగా భారతదేశంలోని పంజాబ్‌లో ఖలిస్థాన్ అనే స్వతంత్ర దేశాన్ని ఏర్పాటు చేయడానికి వీరు హింసాత్మక మార్గాలను ఉపయోగించడానికి, మద్దతు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు.

## భారత్‌కు సాయం చేస్తున్న ముస్లిం దేశం..!

మొదటిపేజీ తరువాయి సంఖ్యలో భారతీయులు నివసిస్తున్నారు. దీంతో.. వారిని రక్షించేందుకు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధును ప్రారంభించింది. ప్రభుత్వం అర్మేనియా దేశం ద్వారా ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను తిరిగి తీసుకువస్తోంది. అదే సమయంలో ముస్లిం దేశం ఈజిప్ట్ ఇజ్రాయెల్ నుండి భారతీయుల తిరిగి రావడానికి భారత్‌కు సహాయ హస్తం అందించింది. ఇజ్రాయెల్ నుండి ప్రజలను తరలించడంలో భారతదేశానికి సహాయం చేస్తామని ప్రకటించింది. భారతదేశంలోని ఈజిప్ట రాయబారి కమెల్ గలాల్ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్ నుండి ప్రజలను తరలించడానికి తమ దేశం భారతదేశానికి సహాయం చేస్తుందని అన్నారు. ఇజ్రాయెల్-ఈజిప్ట భూ సరిహద్దు భారతీయులను తిరిగి తీసుకురావడానికి ఒక ఎంపిక. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌కు మద్దతు ఈజిప్ట ఇప్పుడు భారత్‌కు సాయం చేస్తుండటంతో మరోసారి ఈ రెండు దేశాల మధ్య స్నేహం బంధం బలపడింది. ఇజ్రాయెల్ నుండి వెళ్లిపోవాలి అనుకునే భారతీయ పౌరులు భూ సరిహద్దును దాటే అవకాశాన్ని పొందవచ్చని టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. ఈ ఎంపికను ఎంచుకునే భారతీయులు ఈజిప్ట్, జోర్డాన్‌లకు సమయాన్ని నిర్ధారించి వీసాలు పొందవలసి ఉంటుందని రాయబార కార్యాలయం తెలిపింది. 32,000 కంటే ఎక్కువ మంది భారతీయులు ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు.

## తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో వైఫై

మొదటిపేజీ తరువాయి ఇంటర్నెట్ సేవలు అందించడంపై ఇటీవల ఢిల్లీకి చెందిన ఓ ప్రైవేటు సంస్థ ఆర్టీసీకి ప్రతిపాదనలు అందజేసింది. ఈ ప్రతిపాదనలపై ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలను అందించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా బస్సులు, బస్టాండ్లు, రవాణాశాఖ కార్యాలయాల్లో వై-ఫై సదుపాయాలను అందించాలని ప్రైవేటు సంస్థ ప్రతిపాదించింది. ఇది సాధారణ ఇంటర్నెట్ యాక్సెస్ కాకుండా.. ముందుగా సెలక్ట్ చేసిన సినిమాలు, సాంగ్స్ వంటి కంటెంట్‌ను ప్యాసింజర్స్ తమ మొబైళ్లలో చూసేలా ఏర్పాటు చేస్తామని పేర్కొంది. వై-ఫై ద్వారా అందించే కంటెంట్ మధ్య అడ్వర్టైజ్‌మెంట్స్ కూడా వస్తాయి. ఈ ప్రకటనల ద్వారా ప్రైవేటు సంస్థకు ఆదాయం సమకూరుతుందని.. అందులో భాగస్వామ్యంతో ఆర్టీసీకి కూడా ఆర్థిక ప్రయోజనం ఉంటుందని ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదనలపై మరింత స్పష్టత కోసం త్వరలో ఆ సంస్థ, ఆర్టీసీ మధ్య మరో మీటింగ్

# విశాఖలో చేపల వేటపై ఆంక్షలు

తీరంలో జూన్ 20, 21వ తేదీల్లో అంటే.. శుక్రవారం, శనివారం చేపల వేటపై ఆంక్షలు విధించారు. ఈ రెండు రోజుల్లో ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకు చేపల వేటపై నిషేధం విధించినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశారని.. అందులో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరణ ఇచ్చారు. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖపట్నం వేదికగా నిర్వహించే ఈ కార్యక్రమానికి దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు తరలి రానున్నారు. అందుకు తగ్గట్లుగా ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. సముద్రంలో మత్స్య సంపద వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విధించిన రెండు నెలల నిషేధ కాలం శనివారంతో అంటే.. జూన్ 14వ తేదీతో ముగిసింది.



మొదటిపేజీ తరువాయి

దీంతో మత్స్యకారులు చేపల వేటకు బయలుదేరారు. సముద్రంలో మత్స్య సంపద వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విధించిన రెండు నెలల విరామం జూన్ 14వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. దీంతో చేపల వేట సాగించడానికి మత్స్యకారులు అన్నీ ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీ అర్ధరాత్రి నుంచి జూన్ 14వ తేదీ అర్ధరాత్రి వరకు సముద్రంలో చేపలు, రొయ్యలు, ఇతర సంపద వేటపై ప్రభుత్వం నిషేధం విధించిన విషయం విదితమే.

# బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వద్దని కోరాం

మొదటిపేజీ తరువాయి తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు.

- వీలైతే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం..

బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని



చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్

# కేబుల్ బ్రిడ్జిపై నుంచి దూకి యువతి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి తెలిపారు. ఆరునెలల క్రితం జనవరి 31న సుష్మకు అమృత్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌తో వివాహమైంది. పెళ్లి సమయంలో 6 తులాల బంగారం, రూ.5 లక్షలు, ఒక బైక్‌ను కట్నంగా ఇచ్చారు. కొన్ని రోజులు బాగానే ఉన్నా తర్వాత అదనపు కట్నం తేవాలని అత్తింటివారు హింస పెట్టడం మొదలు పెట్టారని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. ఆరోగ్యం బాగాలేకపోవడంతో రెండు రోజుల క్రితం తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. డిశ్చార్జ్ తర్వాత తల్లిగారింటికే వచ్చింది. ఆరోగ్యం కాస్త మెరుగయ్యాక ఆఫీస్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి సుష్మ బయలుదేరినట్లు తెలిసింది. అత్త, భర్త అవమానం భరించలేకనే సుష్మ ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని సీఐ కృష్ణ మోహన్ తెలిపారు.



# ఏ వైపు నుంచి క్షిపణుల వర్షం కురుస్తుందో

మొదటిపేజీ తరువాయి వస్తోంది. ఆ తర్వాత వెంటనే సైరన్ మోగుతుంది. అప్పుడే హుటాహుటిన మా బిల్డింగుల కింద ఉన్న బంకర్లకు చేరి తలదాచుకుంటున్నాం. యుద్ధ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకు ఇక్కడే ఉండిపోవాల్సిన పరిస్థితి వస్తుందని ఇక్కడి అధికారులు చెబుతున్నారు. భయం, భయంతో కాలం వెల్లదీస్తున్నాం. మేమంతా క్షేమంగానే ఉన్నాం' అంటూ ఇజ్రాయెల్‌లో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులు వెల్లడించారు. ఆరేళ్ల క్రితం ఇజ్రాయెల్‌కు వచ్చినప్పుడు కేర్ టేకర్‌గా నాకు శిక్షణ ఇచ్చారు. ఇక్కడ విదేశీయులకు మంచి గౌరవం ఇస్తారు. ముఖ్యంగా భారతీయులకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఈనెల 30 వరకు ఇజ్రాయెల్ ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించింది. అప్పటివరకు ఎవరూ ఇంట్లో నుంచి బయటకు రావొద్దని హెచ్చరించింది. ప్రతి రోజూ రాత్రి 7 గంటల నుంచి అర్ధరాత్రి సమయంలో ఇరాన్ దాడులు చేస్తోంది. టెల్ అవీవ్, నార్త్ ఇజ్రాయెల్, జెరూసలెం నగరాలపై దాడి చేస్తోంది. దాడులు జరిగే ముందు ఇజ్రాయెల్ ప్రభుత్వం వెంటనే సైరన్ ఇస్తోంది. ఏ అపాయం కలిగినా 10-15 నిమిషాల్లో పోలీసులు వస్తారు. ఇప్పటివరకు తెలుగు ప్రజలందరూ క్షేమంగా ఉన్నారు" అంటూ ఇజ్రాయెల్‌లో ఉంటున్న జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి వెల్లడించారు.



## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..!

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో ఇంజినీరింగ్ విద్యార్థులకు శుభవార్త. ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపునకు ఈ ఏడాది సర్కారు నిరాకరించింది. ఇష్టారీతిన ఫీజుల పెంపు ప్రతిపాదనలపై ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. కొత్త ఫీజుల అధ్యయనానికి కమిటీ వేయాలని డిసైడ్ అయ్యారు. ఇప్పటికే ఫీజుల అంశంపై భేటీ అయిన టీఏఎఫ్ఆర్సీ - తెలంగాణ అడ్మిషన్స్, ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఈ యేడాది పాత ఫీజులతోనే ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ఏడాది ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం జులై మొదటి వారంలో ఎప్ సెట్ కౌన్సిలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఫీజుల పెంపు అంశంపై కాలేజీల ప్రతిపాదనలంపై ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఫీజుల సవరణపై, ప్రతిపాదనల అధ్యయనానికి ఒక సబ్ కమిటీ వేయాలని నిర్ణయించారు. అప్పటివరకు పాత ఫీజులనే అమలు చేయాలని ఆదేశించారు. 2025-26 విద్యాసంవత్సరం నుంచి మూడేళ్లకు కొత్త ఫీజులను ఖరారు చేయాల్సి ఉంది. కానీ సీఎం ఆదేశాలతో కాలేజీల తీరు, 2016 నాటికి టాస్క్‌ఫోర్స్ నివేదికలు, ఫీజుల పెంపు ప్రతిపాదనలపై అధ్యయన కమిటీ వేయనున్నట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది. ఇంజినీరింగ్ విద్యలో ప్రతి మూడేళ్లకోసారి ఫీజుల పెంపు ప్రక్రియ సాగుతోంది. కాలేజీల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు పెంచుకున్నా.. కొన్ని కాలేజీలు అత్యధిక ఫీజు పెంపు ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుక

తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 19 : ఇల్లంతకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలోశ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేకమైన పూజలు అర్చనలు అభిషేకం చేయించడం జరిగింది. తర్వాత మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాయ్ బరేలి ఎంపి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంది బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం చేస్తూ వారి హక్కులను, వారి స్వేచ్ఛ కోసం దేశంలోని సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి భారత్ జోడో న్యాయ యాత్ర లో భాగంగా దేశం మొత్తం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను స్వయంగా తానే విని వాటి పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ కీర్తిని ముందుకు తీసుకువెళ్లి పార్టీకి, దేశానికి ఎనలేని సేవలు చేస్తున్నాడన్నారు. రానున్న కాలంలో రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా మనం చూడబోతున్నామన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఖచ్చితంగా వారు ప్రధాని అయ్యి భారతదేశానికి మరెన్నో సేవలు చేయాలని పెద్ది కుమార్ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగ్లీ రామారావు, కనుమల సంపత్, గూడెపు సారంగపాణి, కనుమల్ల రామకృష్ణ, వంగ రామకృష్ణ, మారేపల్లి ప్రశాంత్, గంగారం, మహేష్, గూడెపు ఓదెలు, దేవస్థానం ధర్మకర్తలు మూడెత్తుల మల్లేష్, గొడిశాల పరమేశ్వర్, ఎడ్ల కిషన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మేడద తిరుపతిరెడ్డి, గోరుకుంట్ల స్వామి, మరి వీరారెడ్డి, భోగం సాయిరాం, బండి మల్లయ్య,




మిట్ట మోహన్ రెడ్డి, మూడెడ్ల రమేష్, తోడేటి కిషన్, కొండాల్ రెడ్డి, బుర్ర రమేష్ రావుల, రాజబాబు ఆరే రమేష్ రెడ్డి జక్కు కుమారస్వామి, తాడెం దిలీప్, మారేపల్లి రమేష్, మారేపల్లి వంశీ, పెద్ది అభిలాష్, గంధం రవీందర్, మంకు ఐలయ్య రెడ్డి, సారంగం డిష్ రాజు, గట్టి శేఖర్ ఉప్పుల ఆయిల్ రెడ్డి ఉప్పుల మల్లారెడ్డి దాసరి తిరుపతిరెడ్డి లింగారావు వేముల ప్రవీణ్ బుద్ధార్థి ప్రశాంత్ జిల్లెల్ల జలంధర్ రెడ్డి సరిగుమ్ముల సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# అసత్యపు ఆరోపణలపై జిల్లా కలెక్టర్, కమిషనర్ అఫ్ పోలీస్ కి ఫిర్యాదు

- సుపారీ గ్యాంగ్ తో నన్నూ చంపే ప్రయత్నం జరుగుతుంది..
- బోయిని సమ్మయ్య కొరపల్లి మాజీ సర్పంచ్...



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 19 : జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామం లో 17న నాడు నాపై కక్షపూరితమైన రాజకీయంగా గిట్టని కొందరు వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బోయిని సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ధరణిలో అక్రమంగా భూములు కబ్జా చేశానంటూ, ఫ్లెక్సీలో ముద్రించి ప్రదర్శన చేసిన విషయంలో జిల్లా అధికారులైన జాయింట్ కలెక్టర్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కొరపల్లి గ్రామంలో భూభారతి కార్యక్రమం సందర్భంగా ఫ్లెక్సీ పట్టుకొని నాపై ఆరోపణలు చేస్తున్న వారికి నాకు ఎలాంటి భూ వివాదాలు లేవని తెలిపారు. కేవలం రాజకీయంగా నన్ను దెబ్బ కొట్టాలని కుట్రలో భాగంగా కొందరు వ్యక్తులు నాపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. అసత్యపు ఆరోపణలతో నన్ను మానసిక వేదనకు గురి చేస్తూ, నా పౌరహక్కులను, నా ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నరాని,నన్ను సమాజంలో చెడు వ్యక్తిగా చిత్రీకరించే ప్రయత్నం వారు చేస్తున్నారని తెలిపారు. తన భూములు కాపాడుకోవడానికి హైకోర్టు లో కేసులు వేశానని, హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ హైకోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ తన పేరును డ్యామేజ్ చేయాలని, తనపై దాడికి ప్రయత్నిస్తూన్నారని, అన్నారు. అంతేకాకుండా సుపారి గ్యాంగ్ తో నన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నరని ఈ సందర్భంగా వారు తెలిపారు. నాపై అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ మరియు డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్ స్థాయి అధికారులతో విచారణ చేయించి చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని వారిని కోరడం జరిగింది అని తెలిపారు.

## పెద్దమ్మ గుడి కి బోర్ వేపించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 19 : ఇల్లంతకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో వున్న పెద్దమ్మ గుడి వద్ద భక్తుల సౌకర్యార్థం బోర్ కావాలని కనగర్తి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా యువ నాయకుడు మట్ట పవన్ రెడ్డి వారం రోజుల క్రితం కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడంతో మంత్రి తన ఎంపీ నిధులతో బోర్ వేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు నిన్న కనగర్తి గ్రామానికి బోర్ బండి పంపించాడు. సీనియర్ నాయకుడు పవన్ రెడ్డి దగ్గర వుండి గ్రామంలోని పెద్దమ్మ గుడి వద్ద బోర్ వేయించాడు.బోర్ సక్సెస్ కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. బోర్ వేయించిన బండి సంజయ్ కుమార్ కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యల కోసం పనిచేసే బండి సంజయ్ కుమార్ సహకారంతో గ్రామంలో మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా పవన్ రెడ్డి కేంద్రమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు మట్ట పవన్ రెడ్డి బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి బండి సాంబరాజు బండి రాజు మట్ట బాల్ రెడ్డి దేవునూరి రాజు కాంతోడి శివ బచ్చల రాజమహేందర్ ఇరబోయిన సతీష్ మా డీజోడి






- బీజేపీ నాయకులు మట్ట పవన్ రెడ్డి

రవీందర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 19. : ఏఐసీసీ అగ్రనాయకుడు, భావిభారత ప్రధాని, విద్వేషాన్ని వీడలి - ప్రేమని పంచాలి అనీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసినా లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా హుజురాబాద్ మండలం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణం లోని గురుకుల పాఠశాల ఆవరణం లో మొక్కలు నాటి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్, ఉపాధ్యక్షులు మేకల రాజు కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, మరియు ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్ మరియు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గోస్కులా నాగమణి మరియు నాయకులు లావణ్య, పిట్ట సాయి, ,ఏనుగుల బన్నీ, సాయి, గోస్కులా మధుకర్, బన్నీ, రాజేష్, సాయి, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 19 : దేశ రాజకీయం లో ప్రజల పక్షాన ధైర్యంగా నిలిచే నేత రాహుల్ గాంధీ అని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వొడితల ప్రణవ్ మాట్లాడుతూ%ౌ%రాహుల్ గాంధీ ప్రజల సమస్యలపై పార్లమెంట్ లో గళమెత్తిన నాయకుడు. భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా దేశ ప్రజల మధ్య న్యాయబద్ధ సమాజ నిర్మాణానికి కృషి చేశారు. తెలంగాణలో కుల గణనకు మద్దతుగా వర్గాలన్నింటికీ న్యాయం కల్పించే దిశగా ఆయన పనిచేశారని అన్నారు. కార్యక్రమంలో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం ద్వారా జన్మదినాన్ని ఘనంగా జరిపారు. ఆయన మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, యువజన విభాగం, మహిళా విభాగం, యువజన కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సేవాదళ్ అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగామ పట్టణంలో నెహ్రూ పార్క్ వద్ద రచ్చబండ కార్యక్రమం

తొలిఅడుగు, జనగాం, జూన్ 19 : జనగామ పట్టణంలో నెహ్రూ పార్క్ వద్ద రచ్చబండ కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు బొమ్మ కంటే అనిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధనుంజయ మరియు జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ రావడం జరిగింది నరేంద్ర మోడీ పరిపాలనలో ఇంతవరకు జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ ఆర్థిక రక్షణ సంబంధించిన విషయాల గురించి రచ్చబండ కార్యక్రమం చర్చించడం జరిగింది . ప్రపంచ దేశాలలో జరుగుతున్నటువంటి యుద్ధ లను తన వరకు రాకుండా భారతదేశానికి రక్షణగా నిలుస్తున్నారు ప్రపంచానికి పెద్దన్నగా వ్యవహరిస్తున్న నరేంద్ర మోడీ భారతదేశాన్ని ముందుకు తీసుకోపోవడంలో సఫలమయ్యారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు పజ్జూరి లక్ష్మి నర్సయ్య కీర్తి నర్సయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్, జిల్లా ఉపధ్యక్షులు దేవరాయి ఎల్లయ్య, కల్నాల్ బిక్షపతి, కత్తుల లక్ష్మి పెద్దోజు జగదీష్, వారణాసి పవన్ శర్మ, సురోజు హరిప్రసాద్,బింగిరమేష్, కేశపురం రవి, గోధుమల అశోక్ తోకల హరీష్,దుసరి శివకృష్ణ,బాలాజీ,రాఘతర్ సింగ్, తదితరులు ఉన్నారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# జనరల్ న్యూస్

శుక్రవారం
20 - 06 - 2025



## కమలాపూర్ మండల కేంద్రంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 19 : కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ,లోక్ సభ ప్రతిపక్ష నేత, దేశాన్ని ఐక్యతగా ఉంచడం కోసం దేశం మొత్తం జోడోయాత్ర చేసి నిరంతరం దేశ ప్రజల కోసం దేశ అభివృద్ధి కోసం పాటుపడుతూ నిరుపేదల పక్షాన నిలబడుతూ రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా నిరంతరం పోరాటం చేస్తూ దేశ ప్రజలను ఐక్యం చేస్తున్న దేశ్ కి నేత భావి భారత ప్రధాని ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు కమలాపూర్ మండల కేంద్రంలో జరిగాయి ఈ కార్యక్రానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు హాజరయ్యారు%ా%.ప్రణవ్ బాబు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో ఎప్పుడు సంతోషంగా దేశ భవిష్యత్తే తన భవిష్యత్తుగా సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళా నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు సంబంధించిన ఇతర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రాహుల్ గాంధీ వేడుకను విజయవంతం చేయడం జరిగింది.

## మూడో విడత ఇందిరమ్మండ్లకు ఇంటి నెంబర్లు వేయాలి మౌలిక సదుపాయాలు కల్పించాలి



– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్



తొలిఅడుగు, జనగామ, జూన్ 19 : మూడవ విడత ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్న వారికి ఇంటి నెంబర్లు వెయ్యాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల శేఖర్ డిమాండ్ చేసారు అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల రిలే నిరాహార దీక్షలు ప్రారంభించి వారు మాట్లాడుతూ. జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇంటి నెంబర్లు వేయాలి గత కాంగ్రెస్ ప్రభుత్వం 2012 లో నిరుపేదలకు 1144 ఇంటి స్థలాల పట్టాలు పేదలకు ఇవ్వడం జరిగింది. అందులో పేదలు అప్పులు తెచ్చుకొని మరి ఇండ్లు నేర్పించుకున్నారు కానీ అక్కడి పేదలకు ఇంటి నెంబర్లు వేయకుండా అధికారులు చాలా ఇబ్బందులు పెడుతున్నారు అలాగే అక్కడ నివసిస్తున్న ఇటువంటి వారికి కనీస సౌకర్యాలు మంచినీళ్లు, రోడ్లు, విద్యుత్తు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి మదన్ రాష్ట్ర అధ్యక్షులు రజక సంఘం అలాగే సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లన్న, బోట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, పార్టీ సభ్యులు కచ్చగల్ల వెంకటేష్, షాగ ప్రమీల, వరలక్ష్మి, వడ్లకొండ వెంకటేష్ , మూడో విడత లబ్ధిదారులు అరుణ, తులసి, గడ్డం నాగమణి, పాల్వాయి పద్మ, కొలిపాక రేణుక, గిరి మల్ల రాజమణి, లలిత, పుట్ట పద్మ, లక్ష్మి, చంద్రగిరి శోభ, సల్ల శైలజ, గణిపాక ఎల్లమ్మ, రజిత,అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్





Social Justice For
World Human Rights Council
Peace for Justice....Respect for Human Rights
(Incorporated under The Legislation of Government of India)
Govt Regd No : U85100AP2020NPL114500.
ISO Certified : 9001 : 2015 | NITI AAYOG Govt of India, Unique ID No: AP/2021/02833822

SJWHRC

Dr. KOPPULA VIJAY KUMAR
National Chairman
World Book of Record Holder

Cell : 8309132154

APPOINTMENT LETTER

Ref No : SJWHRC/TS-NJMB/568/2025-26

Dear Sir / Madam,

Happy Greetings. It has been Declared by Dr. Koppula Vijay Kumar Garu, National Chairmen, Social Justice For World Human Rights Council (SJWHRC) An Organization which was Registered under Section 8, by Government Of India.

It has officially declared that **Sri M. SAI KIRAN GOUD** posted as **VICE CHAIRMAN, NIZAMABAD DIST.** Resident of **NIZAMABAD** Your posting will be valid upto 18th of June 2025 to 30th of June 2026.

Henceforth you're requested to follow the rules and regulations of SJWHRC's With great Respect, Honor and Honesty which was based on the constitution of the Republic of India. The SJWHRC shall support its fullest of its kind, but falling to carry on the SJWHRC's Mission, the Board of the SJWHRC shall be free to terminate with your appointment.

With Best Wishes and Regards

K. Vijay kumar

Dr. Koppula Vijay Kumar
National Chairman

Orders Passed to
1. Board of Directors
2. All Advisory Committee Members
3. Working Committee Members

NITI Aayog

Address;
Office : # 847/2, Aerocity, Mahipalpur, New Delhi - 110037
Email : sjwhrc2020@gmail.com Website : www.sjwhrc.org
B.O : Opp. Masjid, Maddirala Complex, Near 7 Roads, Kadapa - 516 001.

తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 19 : సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా వై స్ చైర్మన్‌గా మాచర్ల సాయికిరణ్ గౌడ్ నియామ కమయ్యారు. సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్, నేషనల్ జనరల్ సెక్రెటరీ డా. గంప హనుమ గౌడ్, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్, తెలంగాణ స్టేట్ సెక్రెటరీ బట్టి దత్తాద్రిగౌడ్, తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ రమేష్ లు జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కుక్ మండలంలో రెవెన్యూ సదస్సు



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 19 : భూ సమస్యలు భూ భారతి తోనే పరిష్కారం అవుతాయని రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని సమస్య పరిష్కరించుకోవాలి తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి సూచించారు గురువారం మార్కుక్ మండల పరిధిలో నరసన్నపేట గ్రామంలో గ్రామపంచాయతీ రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు రెవెన్యూ సదస్సుల ద్వారా మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 1200 దరఖాస్తులు వచ్చినట్టు తలసీల్దార్ ప్రవీణ్ రెడ్డి తెలిపారు అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు వుడేం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ద్వారా రైతులకు మేలు చేకూరుతుందన్నారు గత ప్రభుత్వం ధరణితో భూ సమస్యలను పెంచిందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో ర్ఐ గాడిపల్లి శ్రీధర్ మరియు దినేష్ నవీన్ భాను కృష్ణ బిక్షపతి విజయ్ గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత గోడకు కొత్త సున్నం వేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

– ఆదివాసి ప్రజల కల నెరవేర్చిన ఘనత రేగా కాంతారావు కే దక్కుతుంది
– అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్



తొలిఅడుగు, మణుగూరు, జూన్ 19 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గొందిగూడెం,తుమ్మలచెరువు,మొండికుంట ప్రాంత సరిహద్దుల్లో ఉన్నటువంటి ఆదివాసి గిరిజన ప్రజానికం రవాణా సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదివాసి గిరిజన పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గొందిగూడెం (ఇసుక వాగు బ్రిడ్జి) తుమ్మలచెరువు (లోతు వాగు బ్రిడ్జి)మంజూరు చేపించి మాజీ మంత్రివర్యుడు పువ్వాడ అజయ్ కుమార్ చే శంకుస్థాపన చేయించి అశ్వాపురం ప్రధాన రహదారి నుంచి గొందిగూడెం తుమ్మలచెరువు వాయ మొండికుంట ప్రధాన రహదారికి దాదాపు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డున మంజూరు చేపించి పూర్తిచేసిన ఘనత కాంతారావుదే. అదేవిధంగా ప్రజాపాలన పేరుతో గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన విధంగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పట్టలు ఇవ్వాలి అని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేస్తుంది ఇప్పటికే రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతు పంట పండించుకోవడానికి పెట్టుబడి సాయం కోసం ఎదురు చూసినా కళ్ళకి కన్నీళ్లు మాత్రమే మిగిలాయి. ఇప్పటికీ రెండు విడతల రైతు భరోసా రైతులకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఈసారి అయినా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రాల్లో ఉన్న రైతులందరికీ రైతు భరోసా బ్యాంక్ ఖాతాలలో జమ చేయాలని ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. లేనియెడలా ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే విధంగా ప్రతిపక్ష బాధ్యత హోదాలో ధర్నాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాము. ఇప్పుడు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు రైతు భరోసా రాబోయే స్థానిక ఎన్నికలలో ఓడిపోతాం అనే భయం తో అరా కోరా పథకాలు ప్రజలుకు అమలు చేసి ఎన్నికల్లో ఓట్లు పొందాలని మూర?పు చర్యను ప్రజల గమనించి రాబోయే రోజుల్లో సరైన గుణపాఠం చెప్తారని బి ఆర్ ఎస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ అన్నారు.

## మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు



తొలి అడుగు, చిన్నకోడూరు, జూన్ : మన ప్రియతమ నాయకులు, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ గౌరవనీయులు శ్రీ రాహుల్ గాంధీ గారి సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రం లో ని బీసీ హాస్టల్ లోని విద్యార్థులకు పండ్లను పంపిణి చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో వర్కర్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు, సిద్దిపేట జిల్లా ఓబీసీ కార్యదర్శి చిక్కుడు అనిల్, మండల సీనియర్ నాయకులు పల్లె రాజు ముదిరాజ్, విద్యాసాగర్, శంకర్ కనకట్ల గురుచందన్, చింతల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా:



తొలిఅడుగు, జూన్ 19 కల్వకుర్తి : నియోజకవర్గం (అమనగల్ ): అమనగల్ పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి కార్యకర్తలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్,పట్టణ అధ్యక్షులు మానయ్య,మాజీ మండల అధ్యక్షుడు రాములు,విజయ్ నాయక్,జిల్లా నాయకులు కృష్ణ నాయక్,ఖాదర్,రహీం, కరీం,శ్రీనివాస్ రెడ్డి,శేఖర్ గౌడ్,యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ డైరెక్టర్ శ్రీశైలం,దశరథం,కలీం, ఐఎన్టీయూసీ ప్రసాద్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్,కండి సాయి,హరిలాల్, సురేష్, ధోని, శ్రీను, సురేష్ నాయక్, పరమేష్, కొండల్ రెడ్డి, జగన్, లు పాల్గొన్నారు.

## ఘనంగా భారతదేశ భావి ప్రధాని దేశ ప్రజల ఆశ జ్యోతి కాంగ్రెస్ పార్టీ అది నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



తొలిఅడుగు, జనగామ,జూన్ 19 : ఈ రోజు జనగామ జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ , కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు దూడల సిద్దయ్య , జాయ మల్లేష్, యువజన కాంగ్రేస్ మండల ఉపాధ్యక్షులు నరేష్, ఎన్ ఎస్ యూ ఐ జనగామ టౌన్ అధ్యక్షులు కార్తీక్ ఆధ్వర్యంలో జనగమలోని నెహ్రూ పార్క్ వద్ద ప్రజలు, విద్యార్థుల మధ్యలో కాబోయే దేశ ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి, ప్రజలకి పండ్లు పంచి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.జె.పి కుల మత రాజకీయాలకు అతీతంగా దేశ ప్రజల కోసం కృషి చేసి వ్యక్తి దేశ ప్రజలందరూ కుల , మత, జాతులకు అతీతంగా కలిసి ఉండాలి , రాజ్యాంగ బద్దంగా అందరికి న్యాయం చేయాలనే ఉదేశంతో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని ప్రజల కోసం ప్రజల తరపున నిలపడిన వ్యక్తి రాహుల్ గాంధీ అన్నారు. రాబోయే తరానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ పక్క అని కొని యాడారు.

# ఆసుపత్రిలోనూ ప్రజల కోసం కృషి కొనసాగిస్తున్న నిజ నాయకుడు జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి

తొలిఅడుగు, జనగాం, జూన్ 19 : ప్రస్తుతం సోమాజిగూడ ఆసుపత్రిలో యశోద వైద్యం పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆసుపత్రి పడకపైనే ప్రజల కోసం పని చేస్తుండటం ప్రతి ఒక్కరి హృదయాలను ఆకట్టుకుంటుంది. శరీరానికి విశ్రాంతి అవసరమైన సమయంలోనూ, ప్రజల అవసరాలను మరవకుండా..ఆసుపత్రిలో ఉన్నప్పటికీ గురువారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై స్వయంగా సంతకాలు చేశారు. నాయకత్వం అంటే కేవలం పదవి కాదు బాధ్యతగా భావించి, ఎప్పుడూ ప్రజల కష్టాల్లో తోడు నిలబడటమే అని మరోసారి నిరూపించారు. ఏ పరిస్థితుల్లో ఉన్నా ప్రజల గురించి ఆలోచించే మన నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇది ఆయనకు ఉన్న ప్రజాభిమానానికి, నిబద్ధతకు నిదర్శనం.



## గజ్వేల్ పట్టణంలోఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు







తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 19 : మన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారి జన్మదిన సందర్భంగా మన ప్రియతమ నాయకులు తూంకుంట నర్సారెడ్డి గారి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది పట్టణంలోని ప్రభుత్వ మాత శిశువు ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది అలాగే స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తాలో కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్బుక్స్ పెన్లు పంచడం జరిగింది.

## మండల కేంద్రంలో భూభారతి రెవెన్యూ సదస్సులు

తొలి అడుగు, చిన్నకోడూరు, జూన్ 19 : మండల కేంద్రంలో భూభారతి తోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొని సమస్య పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సలీం అన్నారు భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మాజీ సర్పంచి కాముని ఉమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గణేష్ గౌడ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## పాన్ కార్డు ఉన్నవారికి అలర్ట్..

తొలిఅడుగు, : పన్ను ఎగవేతను ఆపడం, వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావడం కోసం అదాయపు పన్ను శాఖ కఠిన నిర్ణయాలు తీసుకుటోంది. మీ పాన్ కార్డు ఆధార్ తో లింక్ చేయకుండా దాన్ని ఉపయోగిస్తున్నట్టయితే.. మీరు అనేక ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలపై జరిమానా చెల్లించాల్సి రావచ్చు. వీటిలో బ్యాంకు ఖాతాను తెరవడం, బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహించడం, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం, ఆస్తిని కొనుగోలు చేయడం, రుణం కోసం దరఖాస్తు చేసుకోవడం, ఆదాయపు పన్ను రిటర్న్లను దాఖలు చేయడం వంటి సందర్భాల్లో మీకు భారీ ఫైన్ పడే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ పార్టీలో...

# శకునిలా మారిన మైనంపల్లి హన్మంతరావు



- మల్కాజిగిరిలో చెల్లని రూపాయి గజ్వేల్ లో చెల్లుతుందా...?
- ఎంపీ ఎన్నికల్లో...
- గజ్వేల్ లో కాంగ్రెస్ కు పెరిగిన ఓట్లు
- మెదక్ లో తగ్గడానికి కారణమేమిటి...?
- సిద్దిపేట జిల్లాలో గ్రూపులను ప్రోత్సహిస్తున్న మైనంపల్లి...
- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి వ్యతిరేకంగా దుష్ప్రచారం సహించేది లేదు...

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 19 : కాంగ్రెస్ పార్టీలో మైనంపల్లి హన్మంతరావు శకునిలా మారి గ్రూపు రాజకీయాలు ప్రోత్సహిస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నట్లు గజ్వేల్, కొండపాక, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, పరశురాం తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గజ్వేల్ తో పాటు సిద్దిపేట జిల్లాలో గ్రూపు రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారి నామినేటెడ్ పోస్టుల భర్తీకి అడ్డం పడుతున్నట్లు ఆరోపించారు. పార్టీ బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలను కాకుండా కొందరిని ప్రోత్సహిస్తూ కోటరీ ఏర్పాటు చేసుకున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేయడం తగదని నిలదీస్తూ, మల్కాజిగిరిలో చెల్లని రూపాయి ఇక్కడ ఎలా చెల్లుతుందని నిలదీశారు. అయితే ఎంపీ ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో 32971 ఓట్లు పెరగగా, మెదక్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నచోట 31538 ఓట్లు ఎందుకు తగ్గాయో...? ఆయన చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే తన నియోజకవర్గ%శీ% మల్కాజ్గిరిలో కూడా మూడో స్థానానికి పడిపోయినట్లు గుర్తు చేశారు. భూస్వామి కుటుంబం నుండి వచ్చిన తూంకుంట నర్సారెడ్డి రాజకీయాల్లో ఆస్తులు, 100కు పైగా వ్యవసాయ పొలాలు కోల్పోగా, గజ్వేల్ లో కెసిఆర్ ను ఎదుర్కొంటూ ప్రతిక్షణం కార్యకర్తలకు అండగా ఉంటున్న ఆయనను టార్గెట్ చేస్తుండడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పెద్దన్నలా వ్యవహరించాల్సిన మైనంపల్లి హన్మంతరావు కొంతమందిని వెంటేసుకుని తిరుగుతూ తన పరువు తీసుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు కాకుండా స్వచ్ఛమైన రాజకీయం చేస్తే తాము ప్రోత్సహించే వారమని, కానీ ఆయనలో ఒక విధమైన అహంకారం, పెత్తందారి పోకడ కనిపిస్తుందని అన్నారు. కాగా నర్సారెడ్డితో పాటు ఇక్కడి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సొంత డబ్బు ఖర్చుపెట్టి పార్టీ పటిష్టతకు కృషి చేస్తుండగా, తమపై పగబట్టిన ఆయన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. అయితే సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ ప్రతిష్ట పెంచాల్సిన ఆయన అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పార్టీని చేజేతులా భూస్థాపితం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పార్టీ అభివృద్ధికి కలసివస్తే సహకరిస్తామని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ అడ్డంకిగా మారితే ఆయన వ్యవహరిస్తున్న తీరును అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొంటూ తాము నామినేటెడ్ పదవుల కోసం ఎవ్వరికి నయా పైసా ఇవ్వలేదని వారు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి మార్కూరు మండల అధ్యక్షులు కనకయ్య జాగ్దేవపూర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ సీనియర్ నాయకులు సాజిద్ బేగ్ రవీందర్ గుప్తా కుకునూరు పల్లి రవి గుంటుకు శీను గాడిపల్లి శీను జంగం రమేష్ గౌడ్ అజ్గర్ జింక మల్లేశం ఉదెం శ్రీనివాస్ రెడ్డి కన్నా యాదవ్ అరుణ్ బాలు అంజాత్ తోపాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం :

తొలిఅడుగు, కల్వకుర్తి, జూన్ 19 : కల్వకుర్తి నియోజకవర్గం (అమనగల్ ): అమనగల్ పట్టణానికి చెందిన నారమోని మల్లేష్ గత 15 రోజుల క్రితం రోడ్ యాక్సిడెంట్లో చనిపోవడంతో వారి కుటుంబాన్నికి అండగా ఉంటామని యాదవ సంఘం ముందుకు వచ్చారు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కింద ఒక లక్ష 5500 నగదు అందజేశారు. మృతి చెందిన మల్లేష్ కు భార్య నలుగురు పిల్లలు ఉన్నారు. వారికి ఎలాంటి సమస్య వచ్చిన యాదవ సంఘం ఎప్పుడు ముందుంటుందని అధ్యక్షుడు తోటగిరి వివరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు బైకని శ్రీశైలం జెనిగిల గిరి ముక్కెరి కృష్ణయ్య తోట శ్రీను ముక్కెరి వెంకటేష్ తోట నరసింహ బైకని అశోక్ సముద్రాల వెంకటేష్ దుడ్డు రాములు తోట అల్లాజీ తోట మల్లేష్ తోట ఆనంద్ కుల బంధువులు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల, బ్రేడ్స్ పంపిణి
- ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు క్షేమంగా ఉండాలని రేణుక ఎల్లమ్మ ఆలయం లో పూజలు
- రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ నీ ప్రధానినీ చేయడమే కార్యకర్తల లక్ష్యం
- కాంగ్రెస్ తోనే దేశ అభివృద్ధి సాధ్యం
- చిన్నకోదూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



తొలి అడుగు, చిన్నకోదూరు, జూన్ 19 : లోక్ సభ ప్రతిపక్ష నేత, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు చిన్నకోదూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కార్యకర్తల తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్స్ పంపిణీ చేశారు అంతేకాకుండా భారత్ జోడో పేరుతో దేశ చరిత్రలోనే ఏ నాయకుడు చేయని విధంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్న నాయకుడు రాహుల్ గాంధీఅన్నారు ఆయన పదికాలాలపాటు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . మరియు కాంగ్రెస్ తోనే సబ్బండ వర్గాల మేలు జరుగుతుందని అందుకోసం రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధులై పనిచేయాలని సూచించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు చందబోయిన పరశురాములు యాదవ్, మరియు జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ పొన్నల రాజేష్ ,మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కొమ్ము ప్రశాంత్ ,జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్ యాదవ్ ,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉడుత జయంత్, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు నమూనా వినోద్, మాజీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ మరియు నాయకులు మంద శ్రీకాంత్ ,హరిబాబు, కనకయ్య, మీసం రాకేష్, గొట్టిపర్తి చందు విజ్జంకి అనిల్, నక్క రాజు, తిరుపతి రెడ్డి, నరేష్, మెట్ల అజయ్, సంపత్ యాదవ్, మోహన్, మనోహర్, రమేష్, జగన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రైవేటు యాజమాన్యాల ఫీజు దోపిడిని అరికట్టాలి:

- తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు/బి ఆర్ ఎస్ వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్.
- కార్పొరేట్ విద్యతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి
- సామర్థ్యాలు లేని బస్సులను సీజ్ చేసి విద్యార్థుల జీవితాలను ప్రాణాలను కాపాడాలి.
- విద్యను వ్యాపారంగా చేసి పాఠశాలల్లోనే పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలు తనిఖీలు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి.
- తెలంగాణ రాష్ట్రంలో నేటికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గు చేటు

తొలిఅడుగు, కల్వకుర్తి, జూన్ 19 : కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్య పేరుతో పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మలచుకొని అధిక ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలోనే పుస్తకాలను ,యూనిఫామ్ లను అమ్ముతూ డబ్బులను దండిగా సంపాదిస్తున్న ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడైనా కళ్ళు తెరిచి ప్రతి పాఠశాలను తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు పాటించే విధంగా తరగతి గదుల వసతులు సరిగా లేని పాఠశాలలను రద్దు చేయాలని గణేష్ అన్నారు. విద్యను బోధించే ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్హతను చూడాలి, పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి, సామర్థ్యం లేని బస్సులను నడుపుతున్న ప్రైవేటు బస్సులను సీజ్ చేసి ఆ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని గణేష్ డిమాండ్ చేశారు. విద్యారంగం పైన రేవంత్ సర్కార్ కి చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలి.అదేవిధంగా బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలి నేడు ఒక్కొక్క కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ కోట్ల రూపాయలు పెండింగ్ పడడంతో విద్యా వ్యవస్థ నాశనం అయిందని.అక్కడ ఉన్నటువంటి అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి కళాశాలలో దిగజారాయని ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేసి విద్యావ్యవస్థను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గణేష్ కోరారు. గురుకుల సామర్థ్యాలు పెంచి, మంచి నాణ్యమైన భోజనాన్ని వసతులను కల్పించాలని, గురుకులల్లో చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో మనోధైర్యాన్ని నింపాలని దారమోని గణేష్ డిమాండ్ చేశార. వృత్తి విద్య పేరుతో నైపుణ్యాన్ని నింపుతామని శంకుస్థాపన చేసి ఇప్పటికీ మొదలు కాకపోవడం ఏంటని దారమోని గణేష్ ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని వెంటనే పాఠశాలలు తనిఖీలు నిర్వహించాలని లేకుంటే తెలంగాణ జాగృతి,బి ఆర్ ఎస్ వి పక్షాన విద్యారంగం పైన దీక్షలు చేపడతామని దారమోని గణేష్ ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ గౌడ్, పెరుమాళ్ళ కృష్ణ , పరశురాములు, సైదులు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి..



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 19 : ప్రైవేటు పాఠశాల దోపిడిని అరికట్టాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ రంగారెడ్డి జిల్లా విద్యాధికారి కార్యాలయంలోని అసిస్టెంట్ డైరెక్టర్ కి వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ లు పెన్నులను అమ్ముతూ విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తున్నారు యదేచ్ఛగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు అధిక ఫీజులు అడ్మిషన్ పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయకుండా విద్యాధికారులు నిర్లక్ష్యం వివరిస్తున్నారు అన్నారు. ఎంఈఓ, డిఇఓ లకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారడానికి కారణం విద్య అధికారులే అన్నారు ప్రతి సంవత్సరం అనేక ప్రైవేటు పాఠశాలలో పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్నాయి అన్నారు ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ విద్యధికారుల తీరు మారటం లేదని అన్నారు. ఎన్ని సమస్యలను విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సరైన సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించి, ఈ సంవత్సరమైనా ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులందరికీ పాఠశాల యూనిఫామ్ పుస్తకాలు సకాలంలో అందించాలని కోరారు.నిర్లక్ష్యం వహిస్తే ఎంఈఓ లపై చర్యలు తప్పవు పౌర సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ఎవరైనా సమాచారం అడిగినా గడువు లోపల సమాచారం అందించాలని అందించని యెడల ఎంఈఓ లపై తగిన చర్యలు తప్పవని అసిస్టెంట్ డైరెక్టర్ అన్నారు . ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలకు కోసం ఎంఈఓ లో నిరంతరం ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేయాలన్నారు విద్యాహక్కు చట్టాన్ని కాలరాస్తున్న ప్రైవేటు పాఠశాలల కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# చౌదరి గూడా లో ప్రగతి మండల ఎడ్యుకేషన్ అవార్డ్స్ ఏర్పాటు..




తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 19 : ప్రతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రగతి మండల ఎడ్యుకేషన్ అవార్డ్స్ కొందుర్క్ మరియు చౌదర్ గూడా మండలాల సంబంధించి చౌదర్ గూడా లోని నీలకంఠ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి రెండు మండలాలకు సంబంధించిన అన్ని ఉన్నత పాఠశాలలు గురుకులాలు కస్తూర్బా గాంధీ పాఠశాలల పదవ తరగతి పాసైన బాలికలందరికి మరియు 450 పై మార్కులు వచ్చిన బాలబాలికలు అందరికీ అవార్డ్స్ ఇవ్వడం జరిగింది మరి అదే విధంగా ఉపాధ్యాయులు తమ సబ్జెక్టులో 100% ఉత్తీర్ణత సాధించినందుకు వారిని మేమేంటో మరియు ప్రశ్నాపత్రంతో సత్కరించడం జరిగింది సుమారు 150 మంది విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు 28 మందికి అవార్డు ఇచ్చి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది కార్యక్రమంలో రెండు మండలాల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు సంస్థ సిబ్బంది కార్తీక్, నవ్య, తులసి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# పదకొండేళ్ల బిజెపి పాలన స్వర్ణయుగం..



- 2047కల్లా వికసిత్ భారత్.. - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..

తొలిఅడుగు, ధర్మపురి, జూన్ 19 : పెగడపెల్లి: పదకొండేళ్ల బిజెపి పాలనలో ప్రజా సంక్షేమం,అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతున్నాయని నరేంద్రమోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉన్నారని అందుకే నరేంద్రమోదీ గారి పదకొండేళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు.పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2047కల్లా వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే పదకొండేళ్లలో తెలంగాణాకు కేంద్రం నుండి పదకొండు లక్షల కోట్లు నిధులు మంజూరు అయ్యాయని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 32,414 కోట్లు వ్యవసాయ రంగ అభివృద్ధికి 1,345 కోట్లు పన్నుల్లో వాటాకు గాను 1,96,420 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు అంగన్వాడీలకు 9,172 కోట్లు గిరిజన విశ్వవిద్యాలయానికి 980 కోట్లు కంపా పథకానికి 4,018 కోట్లు పెన్షన్ల కోసం 2,078 కోట్లు 14వ ఆర్థిక సంఘం ద్వారా 8,760 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా 10,882 కోట్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు స్మార్ట్ సిటీస్ కింద 500 కోట్లు అమృత్ పథకం కింద 3,856 కోట్లు ఎన్టీపీసీకి 10,997 కోట్లు విద్యుత్ రంగ బలోపేతానికి 7,086 కోట్లు, సాగునీటి కోసం 2,436 కోట్లు, జాతీయ రహదారులకు 1,58,000 కోట్లు, రైల్వేల అభివృద్ధికి 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు 2,672 కోట్లు, జలజీవన్ మిషన్ కింద 1,582 కోట్లు, కిసాన్ సమ్మాన్ నిధికి 10,086 కోట్లు, కనీస మద్దతుధర, ధాన్యం సేకరణకి 1,86,640 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ కొరకు 6,500 కోట్లు, వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కోసం 902 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6,968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ కోసం 1,800 కోట్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు, ప్రధానమంత్రి గరీబు కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు, ముద్ర యోజన పథకానికి 80 వేల కోట్లు, ప్రదానమంత్రి స్వనిదికి 840 కోట్లు ఇలా పదకొండు లక్షల కోట్ల నిధులు తెలంగాణాకు మంజూరు చేస్తే కేంద్రం నుండి నిధులేమి రావడం లేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పదే పదే వెళ్తున్నారని బిఆరెస్ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు ఇది ఫెడరల్ ప్రభుత్వం అని కేంద్రంతో సఖ్యతగా ఉండడం వల్లే గడిచిన ఏడాదిన్నర కాలంలో లక్ష యాభై వేల కోట్లు నిధులు తెలంగాణా అభివృద్ధికి తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణా నుండి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న నిధులు గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తెలంగాణా బడ్జెట్ లో డెబ్బై శాతానికి పైగా నిధులు ఒక్క హైదరాబాద్ మహానగరం నుండి మాత్రమే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడ్డ ఆదిలాబాద్,ఆసిఫాబాద్ జిల్లాలకు నిధుల కేటాయింపు చేయకూడదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతుందని కెసిఆర్ చేసిన అప్పులను దాచిపెట్టిందని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఒక భాద్యతయుతమైన ఎంపీగా పీసీసీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదనడం సిగ్గుచేటన్నారు.అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 74 విమానాశ్రాయాలు నిర్మిస్తే బిజెపి ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు 152, కాంగ్రెస్ హయాంలో 7 ఎయిమ్స్ ఉంటే బిజెపి పదకొండేళ్లలో వాటిని 22 కు పెంచిందని కాంగ్రెస్ హయాంలో జాతీయ రహదారులు 91,287 ఉంటే వాటిని 1,78,603 కు పెంచిందని రైల్వే మార్గం 22,048 ఉంటే 55,198 కిలోమీటర్ల మేర నిర్మించిందని, విద్యుత్ సౌకర్యం దేశవ్యాప్తంగా 40% ఉంటే ఇప్పుడు 95%కి పెరిగిందని పదకొండవ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానంలోకి వచ్చిందని దానిని 3వ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షులు కోట మల్లేశం సీనియర్ నాయకులు తడగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కలిగిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రగతి పురస్కారాలు అందజేత..

- 10లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ..





తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్, జూన్ 19 : ప్రతిభ కలిగిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కేశంపేట, తలకొండపల్లి మండలంలో గ్రామీణ ప్రగతి ఎడ్యుకేషన్ అవార్డ్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (%ఖ+దీఎ%), స్టూడెంట్ జూనియర్ కాలేజీ (%టాజీ%), విద్యార్థులు, ఉపాధ్యాయులు, హెచ్ఎంలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 450 మార్కులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పుస్తకాలు, బ్యాగ్స్ అందించి సత్కరించారు. అలాగే 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన అమ్మాయిలందరినీ గుర్తించి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 147 మంది విద్యార్థులను గుర్తించి, వారిని సర్టిఫికెట్లు, పుస్తకాలు, బ్యాగ్స్ ఇచ్చి ఘనంగా సత్కరించరు. ఈ కార్యక్రమం నిరంతరంగ కొనసాగించడానికి మంచి వేదికను సమకూర్చిన శ్రీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీపీ తలకొండపల్లి సంస్థ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే 100% ఉత్తీర్ణత సాధించిన 49 మంది ఉపాధ్యాయులను గుర్తించి, వారికి సర్టిఫికెట్లు మరియు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమానికి తలకొండపల్లి మండల విద్యాధికారి ఎంఈఓ చాంపాల నాయక్ మరియు కాశిరెడ్డిగూడ తొలి సర్పంచ్ దినా శంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ జగదీష్ శ్రీకాంత్, నవ్య, లావణ్య, స్వేత మరియు శ్రీనాథ్ పాల్గొన్నారు..

# నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాలల యొక్క మొదటి ప్రాధాన్యతై ఉండాలి

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- దీపికా మెమోరియల్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవం
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 19 : విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాలల యొక్క మొదటి ప్రాధాన్యతై ఉండాలని నాణ్యమైన విద్యా బోధన విధానము ద్వారానే విద్యార్థులు వారు నిర్దేశించుకున్న లక్ష్యాలకు చేరువైతారని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో దీపిక మెమోరియల్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యం ఇందిరా డానియల్, జిమ్మి,మాజీ కౌన్సిలర్ బీఎస్ సుధీర్, తుప్పుడు నరసింహ,నరేందర్,దినేష్ సాగర్, శ్రీకాంత్ గౌడ్,సుధీర్, మధు,జిజో జాన్సన్, అజయ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.




# మామిడియాల్ గ్రామం లో యువకుడు బలవన్మరణం

- అధికారుల చుట్టు స్థానిక ప్రజా ప్రతినిధుల చుట్టు తిరిగిన జరగని న్యాయం
- చివరకు ప్రాణాలు కోల్పోయిన యువకుడు





తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 19 : సిద్దిపేట జిల్లా : ములుగు మండలం జలాశయంలో నీళ్ళు నిండి ఏళ్లు గడుస్తున్న నేటికి ఆ జలాశయం కోసం సర్వం కోల్పోయిన ముంపు బాధితుల గోసలు తీరడం లేదు.. దీంతో దిక్కు తోచని స్థితిలో బలవన్మరణానికి పాల్పడుతున్న సంఘటన కొండపోచమ్మ సాగర్ జలాశయ ముంపు గ్రామం మామిడ్యాల్లో చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా ములుగు మండలంలో కొండపోచమ్మ సాగర్ పునరావాస కాలనీ మామిడ్యాల్లో దాచారం అనీల్ (23) అనే యువకుడు ఇంట్లో ఎవరులేని సమయంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. కాగా జలాశయం కోసం అనిల్ కుటుంబం 5 ఎకరాల ముప్పై గుంటల భూమిని కోల్పోయారని నేటికి ప్లాట్లు , ప్యాకేజీ అందక నిరాశతో ఈ బలవన్మరణానికి అనిల్ పాల్పడ్డాడని ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తప్పిదమమో లేక స్థానిక ప్రజాప్రతినిధుల చేతి వాటమో కానీ అసలైన లబ్ది దారులకు కాకుండా అనర్హులకు అన్ని ప్రభుత్వ హామీలు అందాయని బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూత తిరిగి మా వయస్సు, చెప్పులు అరుగుతున్నాయి కానీ నేటికి మా గోసలు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వారు కన్నీరుమున్నీరు చెందుతున్నారు. అంతేకాక గత మూడు నెలల క్రితం అనిల్ తండ్రి మల్లయ్య ప్లాట్, ప్యాకేజీ రాకపోవడంతో గుండె పోటుతో మృతి చెందాడని వారన్నారు. ఇక అన్నితానై కుటుంబాన్ని సాకుతున్న అనిల్ మృతితో ఆ కుటుంబం రోడ్డునపడిందని వారు తెలిపారు.

# రామరాజ్యం నరేంద్రమోదీ పరిపాలన“రాక్షస రాజ్యం కాంగ్రెస్ పరిపాలన..

- 11 ఏళ్ల పాలనలో అలుపెరుగని ప్రధాని” అవినీతి లేని పాలన..
- అందే బాబయ్య”బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..
- అంబేద్కర్ పేరు ఎత్తే అర్హత ఏ పార్టీకి లేదు” ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి..
- అంబేద్కర్ ను అడుగడుగున అవమానించింది కాంగ్రెస్ పార్టీ..
- అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రధాని మోదీ పరిపాలన..
- ఎంకనోళ్ల వెంకటేష్ “ బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..




తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 19 : నరేంద్రమోదీ ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసే విధంగా బీజేపీ పార్టీ రూపొందిన కార్యాశాల లో బాగంగా ఈ రోజు ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో, బీజేపీ మండల అద్యక్షులు పిట్టల సురేష్ అధ్యక్షతన ఎస్సీ కాలనిలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అందే బాబయ్య ,బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్ పాల్గొన్నారు. మరియు వారితో పాటు బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి శివశంకర్ మండల ఉపాధ్యక్షులు కృష్ణా, శ్రీశైలం, యాదగిరి,రమేష్, వెంకటేష్, యాదగిరి గౌడ్, హరిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు. అందే బాబయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్రమోదీ గారి పాలన రామరాజ్యం అని, గతంలో మరి ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ రాక్షసుల పాలన అని పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీకి దోచుకోవడం దాచుకోవడం ఈ రెండే తెలుసని,ప్రజల అభివృద్ధి వారి సంక్షేమం వారికి అవసరం లేదని అన్నారు. దళితుల ఓటు బ్యాంకు తో ఇన్ని రోజులు వారి ఆటలు కొనసాగాయని,ఇకపై వారి ఆటలు కొనసాగవని ప్రజలు చైతన్య వంతులయ్యారని బాబయ్య పేర్కొన్నారు. ఇది ఎనకటి కాలం కాదని, ఇది నయా భారత్ అని పేర్కొన్నారు. ప్రజలను ముఖ్యంగా దళిత ఓటు బ్యాంకు పైన ఆధారపడిన కాంగ్రెస్ కు కాలం చెల్లిందని తెలిపారు. ఎంకనోళ్ల వెంకటేష్ సమావేశాని ఉద్దేశించి మాట్లాడుతూ 11 ఏళ్ల ప్రధానిగా నరేంద్రమోదీ నిరంతరం ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా నరేంద్రమోదీ గారు,బీజేపీ పార్టీ చేస్తుందని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ,దళితుల ఓటు బ్యాంకు అవసరం తప్పిస్తే,కాంగ్రెస్ వాళ్ళకి దళితుల అభివృద్ధి పట్టదన్నారు. బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఎస్సీ సామాజిక వర్గంలో మార్పు వచ్చిందని,



గతంలో కాంగ్రెస్ పార్టీ పాలించిన వారిని గుర్తించలేదని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీకి గాని పార్టీకి గానీ అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక హక్కు గానీ లేదని అన్నారు.అంబేద్కర్ ను అడుగడుగున అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని అదే కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కు భారతరత్న ఎందుకు ఇవ్వలేదని, అంబేద్కర్ ఫోటూను పార్లమెంట్ లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు అంబేద్కర్ ను ప్రత్యేక్ష ఎన్నికల్లో రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఓడించింది ఆ పార్టీ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎన్నో సవరణలు వారి స్వలాభం కోసం చేశారని కాంగ్రెస్ పార్టీ నీ విమర్శించారు డబ్బు మద్యం పంచకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లోకి రావాలి అని, డిమాండ్ చేశారు స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి ఇవే ఆయుధాలను పేర్కొన్నారు.. ప్రజలు బీజేపీ పక్షాన ఉన్నారని వారిని డబ్బుతో కొనలేరని ఆశాబావం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా మహిళలు అంబేద్కర్ గురించి పాట పాడి అందరినీ ఆకర్షించుకున్నారు అని తెలిపారు..

## జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ షంషీర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు






తొలి అడుగు, ప్రకాశం జిల్లా, జూన్ 19 : ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షురాలు షర్మిలమ్మ గారి మరియు ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ అధ్యక్షులు దాదా గాంధీ గారి మరియు ప్రకాశం జిల్లా అధ్యక్షులు షైక్ సైదా గారి ఆదేశాల మేరకు ఈ రోజు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా స్ఫూర్తి వెల్ఫర్ సొసైటీ లో వికలాంగులు అయినా పిల్లల మధ్య రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుక చేసి కేక్ కట్ చేసి పిల్లలతో కొంత సేపు గడిప్యాము. . ఇందులో ముఖ్యంగా జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ షంషీర్ గారు. జిల్లా మేనారిటీ ప్రధాన కార్యదర్శి మహబూబ్ వలి గారు . జిల్లా ప్రధాన కార్య దర్శి సుభాని గారు .మరియు టౌన్ ప్రసిడెంట్ ఇమ్రాన్ .కాంగ్రెస్ నాయకులు పాల్గొనటం జరిగినది.

## స్టార్ నటి కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో ‘ఉప్పు కప్పురంబు’





తొలి అడుగు, : స్టార్ నటి కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘ఉప్పు కప్పురంబు’. ఐవీ శశి దర్శకత్వంలో రూపొందిన ఈ సెటైరికల్ కామెడీ డ్రామాను రాధికా ఎల్ నిర్మించారు. స్టార్ నటి కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘ఉప్పు కప్పురంబు’. ఐవీ శశి దర్శకత్వంలో రూపొందిన ఈ సెటైరికల్ కామెడీ డ్రామాను రాధికా ఎల్ నిర్మించారు. యువ నటుడు సుహాస్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో జులై 4 నుంచి తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో నేరుగా స్ట్రీమింగ్ కానుంది.ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ చూస్తుంటే.. నాన్న చనిపోవడంతో గ్రామ పెద్దగా అధికారం చేపడుతుంది అమాయకురాలైన కీర్తి సురేష్. ఈ క్రమంలోనే ఆ గ్రామానికి ఒక వింత సంక్షోభం వస్తుంది. ఊరిలో ఉన్న స్మశానంలో జనాలు చనిపోయి హౌజ్‌ఫుల్‌గా మారుతుంది. దీంతో ఇంకా నలుగురు చనిపోయి పూడ్చి పెట్టేంతా స్థలం మాత్రమే మిగిలిఉంటుంది. అయితే ఈ సమస్యను గ్రామస్థులు ఎలా పరిష్కరించుకున్నారు అనేది ఈ సినిమా కథ. వసంత్ మురళీకృష్ణ మళింగంటి ఈ సినిమాకు కథను అందించారు.



## ‘కుబేర’ టికెట్ ధరల పెంపు

తొలి అడుగు, : శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75 (జీఎస్టీ అదనం) వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చు. పెరిగిన ధరలను బట్టి చూసుకుంటే.. మల్టిప్లెక్స్‌లలో అయితే రూ. 270, సింగిల్ స్క్రీన్స్‌లలో రూ. 240 వరకు టికెట్ ధర ఉండబోతుంది. ఈ పెరిగిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల పాటు అమలులో ఉంటాయి. దాదాపు 3 గంటల రన్‌టైంతో వస్తున్న ఈ చిత్రంపై తెలుగుతో పాటు తమిళంలో భారీ అంచనాలు ఉన్నాయి.

## సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీకి ఎప్పుడూ రుణపడి ఉంటాను : జెనీలియా

తొలి అడుగు, : బొమ్మరిల్లు, సత్యం, హ్యాపీ, ఢీ, రెడీ, సై చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులు దోచుకున్న భామ జెనీలియా. తన నటనతో ఎన్నో అవార్డులతో పాటు తెలుగులో స్టార్ హీరోయిన్‌గా పేరు సంపాదించుకుంది. అయితే ఈ భామ బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్‌ని ప్రేమ వివాహం చేసుకున్న అనంతరం చాలారోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. చాలారోజుల తర్వాత మళ్లీ రీఎంట్రీ ఇస్తుంది. ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సితారే జమీన్ పర్. ఈ చిత్రంలో జెనీలియా కథానాయకగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు జెనీలియా. ఈ క్రమంలోనే ఒక యాంకర్ జెనీలియాని అడుగుతూ.. మీకు సౌత్ ఇండస్ట్రీలో మంచి సినిమాలు చెప్పుకోదగ్గ పాత్రలు అందలేదు కదా అని అడుగుతాడు. దీనికి జెనీలియా స్పందిస్తూ.. యాంకర్ మాటాలను తప్పుబట్టింది. నాకు ఎప్పుడూ అలా జరుగలేదు. నా సౌత్ సినిమాలు చూసుకుంటే.. నాకు ఎప్పుడూ ఉత్తమ పాత్రలు వచ్చాయి. సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో నేను చేసిన పని నాకు చాలా గుర్తింపును తెచ్చిపెట్టింది. సౌత్ నా కెరీర్ ఎదిగిన స్థలం.. ఇక్కడ నాకు లభించిన పాత్రలను నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను అంటూ జెనీలియా చెప్పుకోచ్చింది.



## సమంతకు తొలి సినిమా ఏదో తెలుసా?



తొలి అడుగు, : ‘ఏమాయ చేసావె’ రీ రిలీజ్ ప్రమోషన్స్ గురించి వస్తున్న వార్తలపై హీరోయిన్ సమంత స్పందించారు. ఈ సినిమా వచ్చే నెల 18న రీ రిలీజ్ కానునుంది. దీంతో ‘చై- సామ్’ ప్రమోషన్స్‌లో కలిసి పాల్గొంటారని కొన్ని రోజులుగా వార్తల్లో హాట్ టాపిక్‌గా మారడంతో దీనిపై అందరికి స్పష్టతనిచ్చారు. అవన్నీ రూమర్లే అని కొట్టిపడేశారు. అలాగే తన తొలి సినిమా ‘ఏమాయ చేసావె’ కాదని సామ్ అందరిని షాక్‌కు గురి చేశారు. ఈ సినిమా కంటే ముందే తమిళ చిత్రం షూటింగ్?లో పాల్గొన్నట్లు చెప్పారు. సామ్ ఫస్ట్ మూవీ ఇదే!: ‘మాస్కోవెన్ కావేరి’ అనే తమిళ సినిమాతో కెరీర్ మొదలుపెట్టినట్లు తెలిపారు. ఇందులో హీరోగా రాహుల్ రవీంద్రన్ నటించారు. 2007లోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైనట్లు చెప్పారు. అయితే తొలి రోజు షూటింగ్ తర్వాత తనకు విరామం ఇచ్చారట. అందుకే ఈ సినిమాకు సంబంధించిన విషయాలు గుర్తులేవని అన్నారు. కాగా, ఈ సినిమా రవి వర్మన్ దర్శకత్వంలో 2010 ఆగస్ట్ 27న విడుదలైంది. ఏమాయ చేసావె రెండోది! కెరీర్ పరంగా ‘ఏ మాయ చేసావే’ సామ్‌కు రెండో సినిమా అని తెలిపారు. ఎందుకంటే ఈ సినిమా కంటే ముందే ‘మాస్కోవెన్ కావేరి’ షూటింగ్?లో పాల్గొన్నారు. ‘ఏ మాయ చేసావే’ కు సంబంధించిన అన్ని విషయాలు నాకు గుర్తున్నాయి. ‘జెస్సీ- కార్తిక్’పై చిత్రీకరించిన ఇంటి గేటు సీన్ నా తొలి షాట్. కెరీర్ ఆరంభంలోనే దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మేనన్‌తో కలిసి వర్క్ చేసినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది’ అని అమె తెలిపారు.